**జోహన్నెస్‌బర్గ్‌లో నిర్వహించబడిన G20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా దక్షిణ ఆఫ్రికా అధ్యక్షునితో ప్రధాన మంత్రి భేటీ (నవంబర్ 23, 2025)**

నవంబర్ 23, 2025

గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ G20 సదస్సు సందర్భంగా ఈ రోజు జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికా రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ సిరిల్ రామఫోసాను కలుసుకున్నారు. స్నేహపూర్వకమైన అతిథి మర్యాదలు మరియు శిఖరాగ్ర సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు రామఫోసాకు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీ G20 శిఖరాగ్ర సదస్సు సమయంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి వాటిని మరింత మెరుగుపరిచినందుకు దక్షిణ ఆఫ్రికా G20 చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

2. భారతదేశం మరియు దక్షిణ ఆఫ్రికా మధ్య సంబంధాలకు పునాదిగా ఉన్న చారిత్రిక బంధాలను గుర్తు చేసుకుంటూ ఇరువురు నాయకులు ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారు మరియు వాణిజ్యం, పెట్టుబడి, ఆహార భద్రత, నైపుణ్యాభివృద్ధి, గనుల తవ్వకం, యూత్ ఎక్స్‌చేంజ్ మరియు ప్రజల మధ్య సంబంధాలు సహా భాగస్వామ్యం ఉన్న వివిధ రంగాలలో సాధించిన పురోగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. AI, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు అరుదైన ఖనిజాల రంగాలలో సహకారాన్ని పెంచే మార్గాల గురించి వారు చర్చించారు. దక్షిణ ఆఫ్రికాలో పెరుగుతున్న భారతీయ సంస్థల ఉనికిని నాయకులు స్వాగతించారు మరియు ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, సాంకేతికత, ఆవిష్కరణ, గనుల తవ్వకం మరియు స్టార్ట్-అప్ రంగాలలో పరస్పర పెట్టుబడులను సులభతరం చేయడానికి అంగీకరించారు. దక్షిణ ఆఫ్రికా చీతాలను భారతదేశానికి తరలించినందుకు అధ్యక్షుడు రామఫోసాకు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు మరియు భారతదేశం నేతృత్వంలో అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరమని ఆయనను ఆహ్వానించారు.

3. గ్లోబల్ సౌత్ ఉనికిని బలంగా తెలియజేయడానికి కలిసి పని చేసేందుకు ఇరువురు నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా, IBSA నాయకుల సమావేశాన్ని నిర్వహించడానికి దక్షిణ ఆఫ్రికా తీసుకున్న చొరవను ప్రధాన మంత్రి ప్రశంసించారు. 2026 లో భారతదేశం యొక్క బ్రిక్స్ అధ్యక్షతకు దక్షిణ ఆఫ్రికా యొక్క సంపూర్ణ మద్దతుకు అధ్యక్షుడు రామఫోసా హామీ ఇచ్చారు.

జొహాన్నెస్‌బర్గ్

నవంబర్ 23, 2025